# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 051 ఆదివారం 30-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి..

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిధులు కేటాయించాలని అన్నారు. బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు.

పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ.10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.

## సెప్టెంబర్ 4న వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

### యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, కుడా మాజీ చైర్మన్.. సుందర్ రాజ్ యాదవ్




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ వెల్లడించారు. పార్టీల కు అతీతంగా ప్రముఖులు తరలిరానున్నారని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవా లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను గొల్ల, కురుమలతో కలిసి సుందర్ రాజ్ యాదవ్ శని వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా శ్రీకృష్ణజ న్మాష్టమి వేడుకలు నిర్వహిస్తు న్నామని, ఈసారి కూడా అత్యంతవైభంగా ఉత్సవాలు జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణుని భజనలు జరుగుతున్నాయని, భగవద్గీత ప్రపంచానికే మార్గదర్శిగా మారిందని గుర్తు చేశారు. సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యాదవుల సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యుడు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలు పార్టీలకు అతీతం గా హాజరవుతారన్నారు. ఉత్స వాల్లో భాగంగా సెప్టెంబర్ 4న మధ్యాహ్నం రెండు గంటలకు రాంనగర్ లోని బీసీ భవన్ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు రథయాత్ర జరుగు తుందని, అనంతరం పవిత్ర మైన గోపూజ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఆ తరువాత శ్రీకృష్ణ భగవానుడికి తొట్లు ఊపే కార్యక్రమం ఉంటుందని, యాదవ సంస్కృ తికి అద్దం పట్టేలా సంబరాలు జరుగుతాయన్నారు..

వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే కళాకారులతో ఆటాపాట, ఇతర సాంస్కృతిక కార్యక్ర మాలు కూడా ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యాదవు లను ఏకం చేసి రాబోయే రోజుల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహి స్తామని సుందర్ రాజ్ యాదవ్ వివరించారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్లు జక్కుల రవీందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, తోట్ల రాజు యాదవ్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు కత్తుల సహదేవ్ యాదవ్, కార్యదర్శి తుత్తురు రవీందర్ యాదవ్, కోశాధికారి చిన్నాల రవీందర్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లెబోయిన కిషోర్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ హనుమ కొండ జిల్లా అధ్యక్షుడు ముగలా కుమార్ యాదవ్, యాదవ మహిళ నాయకురాలు లలిత యాదవ్, కనకరాజు యాదవ్, ఇదుల మల్లయ్య యాదవ్ దూడయ్య యాదవ్, చెన్నమల్లు యాదవ్, పెద్దబోయిన నాగరాజు, ప్రమోద్ యాదవ్, యుగేశీధర్ యాదవ్ వంశీ యాదవ్ , కోటి యాదవ్, కందుల జీవన్ యాదవ్, రమేష్ యాదవ్, హరిప్రసాద్ యాదవ్, రాణా యాదవ్, పోతరబోయిన రాజయ్య, యశ్వంత్ యాదవ్, నన్నెబోయిన రాజ్ యాదవ్, వేల్పుల సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ రకాల క్రీడల పోటీల నిర్వహణ..





ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కొని వేడుకగా నిర్వహించిన ప్రత్యేక వేడుకలను ఘనంగా ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢ త్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలి పారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడలలో చురుకు గా పాల్గొని తమ ప్రతిభను జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో చాటాలని ఆకాంక్షించారు అదే విధంగా విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను సత్కరిం చారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు పలు క్రీడల పోటీలను నిర్వహించడం జరిగినదని ఆయన వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థు లకు వాలీబాల్, ఫుట్బాల్, ఖో-ఖో, కబడ్డీ, హ్యాండ్ బాల్, వాలీబాల్ తదితర క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం.. ఘనంగా షోడ సోప పూజలు..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభముల దేవాల యంలో శ్రావణ బహుళ పాడ్యమి శనివారం రోజున ఉదయం స్వామి వారికి నిత్యానికా కార్యక్రమాలు నిర్వర్తించి రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వర్తించి షోడ సోప పూజల అనంతరం ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ మల్లెల రామకృష్ణారావు, ఇందిరా దంపతులు దేవాల యాన్ని సందర్శించి పంచా మృతాభిషేకం నిర్వర్తించుకొని మారేడు దళ బిల్వార్చన అనంతరం ఆలయ నాట్య మండపంలో వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందించడం జరిగి నది. వారు గత రెండు రోజులు గా వివిధ దేవాలయాలను సందర్శిస్తూ దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ దేవాలయ సిబ్బంది అర్చకులు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అని వచ్చిన భక్తులను అడిగి తెలుసుకోవడం విశేషం. ఈ సందర్భంగా రామకృష్ణా రావు మాట్లాడుతూ..రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు అర్చకుల, ఉద్యోగుల సమస్యలను ధర్మవాణి ద్వారా పరిష్కరిస్తున్నారని అర్జీల ద్వారా వచ్చినటువంటి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని ఈ మధ్యకాలంలో కొంతమంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు దేవాదాయ శాఖ కమిషనర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నారని అలాంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పట్ల దేవాదాయ శాఖ చట్ట ప్రకారంగా క్రమశిక్షణ రాహిత్య పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాంటి వారి పై ఉపేక్షించేది లేదు అని దేవాలయ భూముల విషయంలో కూడా అన్యా క్రాంతమైన భూముల విషయంలో సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ అధికారుల తో కూడి సమగ్ర విచారణ జరిపి దేవాలయ భూములను కాపాడాలని భూములను ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి వెంటనే ట్రిబునల్ కోర్టుకు సమాచారం ఇవ్వాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని దేవాల యాలకు సంబంధించిన ఆభరణాలు, భూముల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కు సమాచారం ఇస్తూ నిబంధనల ప్రకారంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. వెయ్యి స్తంభాల దేవాలయంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగు తున్నటువంటి నూతనంగా ఏర్పాటు చేస్తున్న గార్డెన్ పనులను నూతన క్యూ లైన్ లను పరిశీలించారు. వారిని స్వాగతించిన వారిలో ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ దేవాలయ సిబ్బంది మధుకర్, రజిత, ప్రణవ్ ఉన్నారు...

## మాదిగ విలేకర్లకు ఘన సన్మానం.

### విలేకరుల సేవలు అభినందనీయం. ఎమ్మార్పీఎస్ నాయకులు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథనిలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ విలేకరులను ఘనంగా సన్మానించారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరుల పాత్ర కీలకం అన్నారు మాదిగ సామాజిక వర్గానికి చెందిన విలేకరులు బూడిద రాజు కొయ్యల రాజమల్లు తగరం రాజులను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకురావడంలో విలేకరులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు

ముఖ్యంగా అణగారిన వర్గాల సమస్యలను ధైర్యంగా ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు విలేకరులు సమాజానికి అద్దం లాంటివారని ప్రజల గొంతుకగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక న్యాయం హక్కుల సాధన కోసం తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చినగారి శ్రీనివాస్ మాదిగ కన్నూరి ధర్మేంద్ర మాదిగ కన్నూరు ఓదెలు మాదిగ వేల్పుల రాజు మాదిగ అక్కపాక సంపత్ మాదిగ కాజీపేట సాగర్ మాదిగ ఇరుగురాల ప్రసాద్ మాదిగ తోకల మల్లేష్ మాదిగలు పాల్గొన్నారు

## కేదాశి సుదర్శన్ సంతాప సభలో పలువురు..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట లోని కేదాసి సుదర్శన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు, శనివారం పదవ రోజున వారి కేదాశి కుమారులు ప్రవీణ్ కుమార్ రాజేష్ టింకు సంతాప సభ ను నిర్వహించడం జరిగింది ఈ సంతాప సభలో రంగసాయిపేట రాజ 1990,1991 హై స్కూల్ బ్యాచ్ విద్యార్థులు బూర సంతోష్ కుమార్ పూల మల్లికార్జున్ వనం రామకృష్ణ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు ఎర్ర సాంబయ్య ధారబోయిన శ్రీను అడుప రాజ్ కుమార్ కోక సత్యనారాయణ మానుపాటి సాంబయ్య పుప్పాల సుధాకర్ దూడ రవి మైదం రాకేష్ ఆరెపెల్లి ఎల్లయ్య సుతారి సురేష్ కాకతీయ సేవా సమితి సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప సభలో పలువురు సుదర్శన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, ఈ కార్యక్రమంలో స్విమ్మర్ అధ్యక్షుడు శేర్ల. అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి తాడెం కుమార్ శంకేసి వెంకటేశ్వర్లు అడ్డగట్ల జ్ఞానేశ్వర్ మునుకుంట్ల రాములు కోరే రవి బొల్లికుంట రమేష్ విలాసాగరం శ్రీధర్ తదితరులు పాల్గొని సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు

ఈ అలవాటును తప్పించండి..




3లో

# స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

బాలసముద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోం దని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. స్విమ్మింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికా రులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డు శ్రీరామ్ నగర్‌లో శానిటైజేషన్ డ్రైవ్..



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ నగర్ పరిధిలో శానిటైజేషన్ మరియు దోమల నివారణ చర్యలు చేపట్టారు. డెంగ్యూ , మలేరియా వంటి సీజనల్ జ్వరాల వ్యాప్తిని నివారించడానికి డ్రైనేజీలను శుభ్రం చేయించారు, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు, ఫాగింగ్ చేయించారు.

ఈ వర్షాకాలంలో వార్డులో పరిశుభ్రత, ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ తెలిపారు, పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సహకరించాలని నివాసితులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ , జవాన్ వెంకటేష్ పాల్గొన్నారు...

# జగన్ రెడ్డి-అబద్ధాలు మాత్రమే చెబుతారు!

## డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

**(ప్రత్యక్ష సాక్షి, శ్రీకాళహస్తి)**

వాస్తవానికి విరుద్ధంగా ప్రవర్తించడం, అభూత కల్పనలో విహరిస్తూ అసత్య ప్రచారం చేయడం మరియు నమ్ముకున్న రక్త సంబంధీకులను నట్టేట ముంచడం ద్వారా లబ్ధి పొందాలనుకునే జగన్ రెడ్డి అబద్ధాలు మాత్రమే చెబుతారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా శనివారం తొట్టంబేడు మండలం, కొత్తూరు గ్రామంలో ప్రజల వద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క రెండేళ్ళ పాలనలో అందించిన సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను పంచి పెట్టడం జరిగింది.

అందినకాడికి దోచుకోవాలన్న తలంపుతో ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి 2019 లో అధికారంలోకి వచ్చి, సియం అయిన జగన్ రెడ్డి తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 85% ఎగనామం పెట్టాడని, ఇలా అబద్ధాలు చెప్పడం ద్వారా అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి తెలిసిన విద్య అంతా మోసగించడమే అని ఆరోపించారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు అటకెక్కించాడు, మెగా డియస్సీ మాట తప్పాడు, జాబ్ క్యాలెండర్ ఊసే లేకుండా చేశాడు, ఇద్దరు బిడ్డలకు అని చెప్పి ఒక్క బిడ్డకే ఇచ్చి మోసగించాడు,విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదని చెప్పి, తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32,000 కోట్ల భారం మోపిన మహా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు.

నాటి సియం జగన్ రెడ్డి కుట్ర పూరితమైన దురాలోచనతో తన హయాంలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేయించకపోవడం వల్లనే



34 శాతం రిజర్వేషన్ జీవోను కోర్టు కొట్టివేసిందని, ఇలా చేయడం ద్వారా సుమారు 17,000 మంది బిసిలకు రాజ్యాంగబద్ధ పదవులు దూరం అయ్యాయని, అలాగే బిసి సబ్ ప్లాన్ నిధులు సుమారు లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించి, బిసిలకు ద్రోహం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు.

డియస్సీ మరియు ఏపిపియస్సీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించే కనీస జ్ఞానం కూడా లేని జగన్ రెడ్డికి డియస్సీ నియామక ప్రక్రియను విమర్శించే అర్హత లేదని,తమకే సొంతమైన అబద్ధపు ప్రచారంతో ఉపాధ్యాయ నియామకం పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు వెంకటేశ్వర్లు,భూపాల్,వెంకటేష్, గురుమూర్తి,ముని,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని బోయిన్ పేట్ బల వీర్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా ఆకు పూజ




**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పెట్ గొల్లగూడెం ప్రాంతంలో గల భల వీర హనుమాన్ దేవాలయంలో శ్రావణమాస మూడవ శనివారం సందర్భంగా ఉదయం 6 నుండే ప్రత్యేక పూజలు. ఆకు పూజ అప్పల పేరుతో. భక్తులు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి లక్ష్మణ్ శర్మ పరిరక్షణలో. భక్తులకు మంత్రపుష్పం మంగళాతులతో. పూజలు చేశారు. చివరి శనివారం. ఏకం 24 గంటల భజన ఉంటుంది. కనుక భక్తులు మరియు భజన పరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పూజారి శర్మ మీడియాకు తెలియపరిచారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి కళ్యాణిఖని పాఠశాల విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత, రజిత సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తుకు పరీక్షలు ఎంతో ముఖ్యమైనవి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకువిద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా వంతు సహాయంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మందమర్రి కళ్యాణి ఖని పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాము ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహాయం చేయాలని ఆసక్తి ఉన్న దాతలు, సేవాభిమానులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించాలని ఆయన కోరారు. వారి సహకారాన్ని అవసరమైన వారికి చేరేలా సద్వినియోగం




చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నందిపాటి రాజ్ కుమార్,కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్,ఎండి జావిద్ పాషా,అన్వేష్, సూర్య, ఇమామ్ స్కూల్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తాం..

## దట్నూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి..

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో మిగిలిపోయిన అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రపంచం కొనియాడిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజల సంక్షేమం జరిగిందని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆలోచనతో దేశంలో ఇందిరమ్మ వాడలు లేని గ్రామాలు లేవని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమ శాఖకు బాకీ ఉన్న రూ. 100 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలతో సంక్షేమ హాస్టళ్లలో 10వ తరగతి విద్యార్థులకు 99% ఉత్తీర్ణత సాధించారని మంత్రి వివరించారు.

ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు ఉన్నత విద్య చదువుకోవడానికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యను



అందించడానికి ధర్మపురి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని మంత్రి వివరించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువకులు రాణించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంది నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దట్నూరు గ్రామంలో బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం, గొల్లపెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, గొల్లపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, జగిత్యాల జిల్లా మాజీ గంథ్రాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, అంబేద్కర్ సంఘ జిల్లా అధ్యక్షులు హనుమాడ్లు, గొల్లపెల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రైల్వే జీఎం సంజయ్ కుమార్



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శనివారం సౌత్ సెంట్రల్ రైల్వే జి.ఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఆలయాన్ని సంద ర్శించారు. ఆలయానికి విచ్చేసిన జి.ఎం గారికి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ప్రధా నార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు జిఎం సంజయ్ కుమార్ వాస్తవ కి మహదాశీర్వ చనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు, చిత్రపట మును బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం భద్రకాళి అమ్మ వారి విగ్రహము లేదా చిత్ర పటమును కాజీపేట మరియు వరంగల్ రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేయు టకు ఆలయ అధికారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ ఎం. రామకృష్ణా రావు అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజానంతరం రామకృష్ణారావుకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు తీసుకురా వడమే నా ఏకైక ఎజెండా : ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

విద్యా శాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తిగా జీవో 97రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరుతున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు పంట కాలువ ద్వారా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా తూము వద్ద గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే లక్ష్యం అన్నారు

2023 నవంబర్ లో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో దేవాదుల కింద ఉన్న రిజర్వాయర్ల ద్వారా ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించాలనే ఏకైక ఎజెండాతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లలో నీటిని నింపేందుకు గత రెండు నెలలుగా ప్రతీ రోజు ఎప్పటికప్పుడు పంపింగ్ ను పరిశీలస్తూ, అధికారులతో మాట్లాడుతూ గోదావరి నుండి నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్ల ను నింపి రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామని దానికి ఫలితాంగానే నేడు దేవాదుల కింద ఉన్న అన్ని రిజర్వాయర్ల నుండి సాగు నీరు విడుదల చేస్తున్నామని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే 6నెలల్లో 100శాతం దేవాదుల పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని పూర్తి ఆయకట్టుకు సాగు నీరు అందిస్తానని స్పష్టం చేశారు. అందుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలు, రైతులు, నాయకులు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. గతంలో సాగు నీటి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నేను నాటిన మొక్క నేడు మహా వృక్షం అయి ఉమ్మడి వరంగల్ జిల్లాకే పెద్ద దిక్కుగా మారడం నా రాజకీయ జీవితంలో నాకు అత్యంత సంతృప్తి ఇచ్చే అంశం అని బావోద్వేగానికి లోనయ్యారు. ఘనపూర్ రిజర్వాయర్ కింద పూర్తి ఆయకట్టుకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి.... 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను ఏ రకంగా దోచుకుందో, తెలంగాణను ఏ రకంగా భ్రష్టు పట్టించిందో ప్రజలందరికి తెలుసని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించి పూర్తి చేశారని ఆ తర్వాత నాణ్యత లోపం వల్ల మెడిగడ్డ కుంగిపోయిందని తెలిపారు. మెడిగడ్డ కుంగిపోయిన సమయంలో కూడా కేసీఆరే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అందులో ఏమైనా అనుమా నాలు ఉంటే అప్పుడే ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మెడిగడ్డ నుండి 1టీఎంసి కూడా ఎత్తిపోయ కుండా వరుసగా రెండు సంవత్సరాలు దేశంలోనే అత్యంత ఎక్కువ ధాన్యం దిగుబడి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్ నాయకులు ధరణిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములు, అసైండ్ భూములు, ప్రయివేట్ భూములను కొళ్లగొట్టారని, వందల ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి వేల కోట్ల ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. 2014కు ముందు కేసీఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తులు ఎన్ని....? ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఏ విధంగా వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక అవినీతి, అక్రమాల కేసులు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ నాయకులే ఈ రోజు అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. స్వయంగా కేసీఆర్ బిడ్డ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీపై, బిఆర్ఎస్ నాయకులపై విపరీతమైన అవినీతి ఆరోపణలు చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీకి ఉన్న 1400కోట్ల పార్టీ ఫండ్ కూడా అక్రమంగా వచ్చిందే అని దానిని వెంటనే ఉద్యమ కారులకు పంచాలని డిమాండ్ చేస్తుందని బిఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే కవిత చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో యుట్యూబ్ ఛానల్స్ కొని వాటి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై దుర్మార్గంగా నీచ స్థాయికి దిగజారి అబద్ధపు వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకో వాలని హితవుపలికారు.

జీవో 97ను రద్దు చేయాలి... గతంలో విద్యా శాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తిగా జీవో 97ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కోరారు. పాల్ టెక్నిక్ విద్యార్థులను ఇంజినీరింగ్ నుండి లేబర్ డిపార్ట్మెంట్ కు అనుసంధానం చేయడం విద్యార్థులకు ఇష్టం లేదని అన్నారు. ప్రభుత్వ ఆలోచన మంచిదే అయినప్పటికీ విద్యార్థులు అందుకు ఒప్పుకోవడం లేదని కావున విద్యార్థుల ఆందోళనలు, అపోహలు దృష్టిలో పెట్టుకొని జీవో 97 ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాల్ టెక్నిక్ విద్యాపై దేశ వ్యాప్తంగా ఏ పద్ధతి అయితే కొనసాగుతుందో అదే పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలోనూ కొనసాగించాలని అన్నారు



# ఈ పండ్లను మీరు ఎప్పుడైనా తిన్నారా..?

## వీటి లాబాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!

స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, క్రాన్ బెర్రీ.. ఇలా అనేక రకాల బెర్రీ పండ్ల గురించి మీరు వినే ఉంటారు. ఆయా పండ్లను చూసి కూడా ఉంటారు. కానీ మల్బ్రెరీ పండ్లను మీరు ఎప్పుడైనా చూశారా..? ఈ పేరును చాలా మంది వినే ఉంటారు. కానీ ఈ పండ్లను చూసి ఉండరు. మనకు రహదారుల పక్కన లేదా స్టోర్స్‌లో మల్బ్రెరీ పండ్లను బాక్సుల్లో పెట్టి విక్రయిస్తుంటారు. ఇవి ఎంతో తియ్యగా ఉంటాయి. చూసేందుకు ఆకర్షణీయంగా కూడా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మల్బ్రెరీ పండ్లు సాధారణంగా తెలుపు, ఎరుపు, బ్లాక్ రంగుల్లో ఉంటాయి. అయితే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్‌బెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

రోగాలు రాకుండా రక్షణ..: రెస్వెరెట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ బెర్రీ పండ్లలో అధికంగానే ఉంటాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మల్బ్రెరీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మల్బ్రెరీ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇదే పోషక పదార్థం రెడ్ వైన్‌లోనూ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. గుండె కండరాలు వాపులకు గురి కాకుండా చూస్తుంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..: మల్బ్రెరీ పండ్లను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మల్బ్రెరీ పండ్లలో 1-డిఆక్సీనోజిరిమైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లను శరీరం త్వరగా గ్లూకోజ్‌గా మార్చకుండా చూస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ పెరగవు, నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బ్రెరీ పండ్లలో జియాజంతిన్, లుటీన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కళ్లు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది.

క్యాన్సర్ రాకుండా..: మల్బ్రెరీ పండ్లలో బయో యాక్టివ్ సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మల్బ్రెరీ పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్, రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనాల్ల క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్బ్రెరీ పండ్లలో విటమిన్ కె, క్యాల్షియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగామార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లన తినడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఇలా మల్బ్రెరీ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# సెగగడ్డలు బాధిస్తున్నాయా..



ఈ కాలంలో శరీరంలో అధిక వేడి కారణంగా ఎక్కడపడితే అక్కడ సెగగడ్డలు వస్తుంటాయి. అవి వచ్చినప్పుడు తీవ్రమైన నొప్పి, బాధ ఉంటుంది. చాలా మంది ఈ బాధను తట్టుకోలేరు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణంగా వచ్చే వీటి నుండి ఉపశమనం పొందాలంటే ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటించాలి.

సెగగడ్డలు రాకుండా ఉండాలంటే యాంటీ ఆక్సిడెంట్లు ఉండే పండ్లను రోజు వారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా చేయటం వల్ల బాక్టీరియా తగ్గుతుంది. రోజుకు 3 లీటర్ల మంచి నీరు తప్పనిసరిగా తాగాలి. కొబ్బరి నీళ్లు, జ్యూసులు, కూరగాయల రసాలను సేవించటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేయటం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు వెళ్ళి పోతాయి. రక్తం శుద్ధి జరుగుతుంది. తద్వారా సెగగడ్డలు రాకుండా చూసుకోవచ్చు.

తొక్క తీసిన నాలుగు వెల్లుల్లి రెబ్బలు, అరస్పూన్ వాము కలిపి మెత్తని పేస్ట్‌గా చేయాలి. ఈ పేస్ట్‌ని సెగగడ్డలు ఉన్న ప్రదేశంలో రాసి పది నిమిషాలు అయ్యాక చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

ఒక గిన్నెలో రెండు స్పూన్ల బియ్యంపిండి వేసి దానిలో నీటిని కలిపి పొయ్యి మీద పెట్టి ఉడికించాలి. ఈ మిశ్రమం గోరువెచ్చగా ఉన్నప్పుడే సెగ గడ్డలపై రాయాలి. పూర్తిగా ఆరనివ్వాలి అనంతరం చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

కలబంద జెల్‌లో కొద్దిగా పసుపు కలిపి. గడ్డలపై అప్లై చేయాలి. ఆరిన తర్వాత చల్లని వాటర్‌తో శుభ్ర పరుచుకోవాలి. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

# ఈ కాయల గురించి మీకు తెలుసా..?

## ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి.. ఎందుకంటే..?



టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్‌లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కళ్ల ఆరోగ్యానికి..: రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే బీటా కెరోటీన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. లుటీన్ అనే మరో యాంటీ ఆక్సిడెంట్ కూడా ఈ కాయల్లో అధికంగానే ఉంటుంది. విటమిన్ ఎ, లుటీన్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. రామ ములక్కాయల్లో ఉండే నారింజైన్, నారింజెనిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. ఇవి కళ్ల వాపులను తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి..: రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్‌ను అధిక మొత్తంలో పొందాలంటే ఈ కాయలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. పచ్చి వాటికన్నా ఉడకబెట్టిన కాయల్లోనే మనకు లైకోపీన్ అధిక మొత్తంలో లభిస్తుంది. లైకోపీన్ వల్ల గుండె కండరాల వాపులు రాకుండా అడ్డుకోవచ్చు. రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

ఈ కాయల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రామ ములక్కాయల్లో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు సులభంగా తగ్గుతారు.

ఎముకల ఆరోగ్యానికి..: రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లైకోపీన్ వల్ల మహిళల్లో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే క్యాల్షియం, విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చర్మం లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు ఈ కాయలను మెత్తని పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఫేస్ ప్యాక్ చేసుకుంటే అందులో కాస్త తేనె కలపాలి. అదే జుట్టుకు వాడితే ఆ పేస్ట్‌లో కాస్త పెరుగు కలిపి వాడాలి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు, జుట్టు రాలడం తగ్గుతాయి. ఇలా రామ ములక్కాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ అలవాటును తప్పించండి..

చిన్నపిల్లల్లో చాలామందికి బొటనవేలు చప్పరించే అలవాటు ఉంటుంది. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి కొందరు పెద్ద పిల్లల వరకు ఈ అలవాటు ఉంటుంది. అయితే ఈ అలవాటును లైట్ తీసుకుంటే లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ అలవాటు వల్ల పిల్లలకు ఆరోగ్య పరంగా చాలా సమస్యలు వస్తాయి. పిల్లలు సాధారణంగా ఈ అలవాటును రెండు ఏళ్ల వయసులో మానేస్తారు. కానీ, ఈ వయసు దాటిన తర్వాత కూడా బొటనవేలు చప్పరించే అలవాటు మానకపోతే కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

బొటనవేలు పీల్చడం వల్ల ముందు దంతాలు ముందుకు పొడుచుకుని రావడం, దవడ నిర్మాణం తప్పు దోవ పడుతుంది. దీని ఫలితంగా భవిష్యత్తులో ఆర్థోడాంటిక్ చికిత్స అవసరం అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా నోటి చుట్టూ ఉన్న చర్మం నిరంతరం తడిగా ఉండటం వల్ల చర్మం పొడిబారడం, పగుళ్లు రావడం వంటి సమస్యలు ఏర్పడతాయి. పిల్లల నాలుక, నోటి కండరాల అభివృద్ధికి ఇది అడ్డుగా నిలిచే ప్రమాదం ఉంటుంది. ఫలితంగా పదాలను సరిగా పలకలేకపోవడం, మాట్లాడటంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు ఎదురవుతాయి. చిన్న పిల్లల చేతులు చాలా మురికిగా ఉంటాయి. ఇలాంటి సమయంలో పిల్లలు వేళ్లు నోట్లో పెట్టుకున్నప్పుడు చేతులపై ఉండే బ్యాక్టీరియా లేదా క్రిములు నోట్లోకి ప్రవేశిస్తాయి. దీని కారణంగా బిడ్డకు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా ఇతర జీర్ణ సమస్యలు రావచ్చు. ఇది మాత్రమే కాదు, తరచుగా నోటి పూతలు లేదా గొంతు నొప్పి కూడా ఈ అలవాటు ఫలితంగా రావచ్చు.

పిల్లలు ఈ బొటనవేలు నోట్లో పెట్టుకోవడం వల్ల బలహీనపడటంతో పాటు.. దీర్ఘకాలంగా ఈ అలవాటు కొనసాగితే చర్మంపై చిన్న గాయాలు ఏర్పడి ఇన్ఫెక్షన్ కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. అయితే దీన్ని నియంత్రించడానికి పిల్లలను గట్టిగా బెదిరించడం తగదు. ప్రేమగా వారి అలవాటును మాన్పించేందుకు ప్రయత్నించాలి. దగ్గర కూర్చోబెట్టుకుని ఈ అలవాటు వల్ల వచ్చే సమస్యలు వివరించాలి. బొమ్మలు, పుస్తకాలతో దృష్టి మళ్లించాలి. చేదు రసాయనాలను వాడటం, చేతి తొడుగులు తొడిగించడం కూడా ఒక మార్గం.



వేపాకు రసం బొటనవేలుకు ఒక పొరలా రాయాలి. దీంతో చేదు కారణంగా ఈ అలవాటును త్వరగా మానేస్తారు. ఈ అలవాటు మానేస్తే ఏదో ఒక గిఫ్ట్ లేదా ఆటబొమ్మ కొనిపెడతాం అని ఆశ చూపించినా ఫలితం ఉండొచ్చు.

కొంత మంది పిల్లలు కొన్ని సమయాల్లో మాత్రమే వేళ్లు చప్పరిస్తారు. నిద్రపోయే ముందు, ఏదైనా ఒత్తిడి, టెన్షన్‌లో ఉన్నప్పుడు ఇలా చేస్తుంటారు. ఆ సమయాన్ని గమనించి.. వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తే మంచి ఫలితాలుంటాయని నిపుణులు అంటున్నారు. బిడ్డ ఆరోగ్య భద్రత కోసం ఈ అలవాటు తీవ్రమయ్యే లోపు చర్యలు తీసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. ప్రేమతో, సహనంతో తీసుకున్న నిర్ణయాలు వారికి ఆరోగ్యంగా ఎదగడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# చేతులు కడుగుదాం ఇలా



చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే, దీని ప్రయోజనం అలా ఉంచితే చేతుల పరిశుభ్రత గురించి ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాం.

గ్లవ్స్ తొడుక్కుంటే: ఎక్కువసేపు గ్లవ్స్ తొడుక్కోవడం వల్ల సురక్షితంగా ఉంటామని చాలామంది భ్రమలో ఉంటారు. నిజానికి గ్లవ్స్ తొడుక్కొని వస్తువులు ఇతరులకు ఇవ్వడం వల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువ. వండుతున్నప్పుడు, ఏవైనా వస్తువులు పట్టుకొన్నప్పుడు గ్లవ్స్ వాడుతుంటారు. అయితే, గ్లవ్స్ విడిచిపెట్టిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాల్సిందే. అంతేకాదు గ్లవ్స్‌లో కూడా దుమ్ము, బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఇవి ఇతరులకు వ్యాపించవచ్చు. కాబట్టి, గ్లవ్స్ ధరించడం కంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం మంచిది.

వేడినీళ్లు- చల్లనీళ్లు: హ్యాండ్ వాష్ పనితీరును నీటి ఉష్ణోగ్రత ఏమాత్రం మార్చదు. సూక్ష్మక్రిములు సబ్బు ప్రభావంతో చనిపోతాయి. నీళ్లు అవి వేడివైనా, చల్లటివైనా సబ్బు వదిలిపోవడానికే అని గుర్తుంచుకోవాలి. చేతులు కడుక్కునే విషయంలో చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ప్రయోజనకరమని శాస్త్రీయమైన ఆధారాలైతే లేవు.

శానిటైజేషన్-హ్యాండ్ వాష్: హ్యాండ్ వాష్ (సబ్బు) స్థానాన్ని శానిటైజర్ భర్తీ చేయదు. సబ్బుతో చేతులు కడుక్కోవడంతో వచ్చే ఫలితం శానిటైజర్ ద్వారా ఒనగూరదు. అన్ని సూక్ష్మక్రిములతో పోరాటానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం సమర్థంగా పనిచేస్తుంది. శానిటైజ్ చేసుకోవడం దీనికి ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి, చేతులను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల నుంచి తగిన రక్షణ లభిస్తుంది.

పద్ధతి అవసరం లేదా: చేతులను సరైన పద్ధతిలోనే కడుక్కోవాలి. అరచేతులు, వెనకభాగం, వేళ్ల మధ్య, బొటనవేలు, గోళ్ల భాగం, మణికట్టు ఇలా అన్ని భాగాలను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఆ తర్వాత శుభ్రమైన తువాలుతో తుడుచుకోవాలి. సరైన విధానం వైద్యుడి ద్వారా తెలుసుకొని ఆచరించడం మేలు.

వాష్‌రూం తర్వాత వంటకుముందు: వాష్‌రూంకు వెళ్లివచ్చిన తర్వాత, వంటకు ముందు చేతులు కడుక్కోవాలని సాధారణంగా అనుకుంటారు. అయితే ఇది పరిసరాల్లో మనం ముట్టుకునే వస్తువులను బట్టి ఆధారపడి ఉంటుంది. రైళ్లు, బస్సులు, బాగా జనం ఉన్న ప్రదేశాలు, పెంపుడు జంతువులను తాకినప్పుడు, తలుపు హ్యాండిల్స్, ఫర్నిచర్, స్విచ్చులు, లిఫ్ట్ బటన్లు ఇలా ఎక్కువమంది వాడే వస్తువులను పట్టుకొన్నప్పుడు, మీ ముఖం, కండ్లు, ముక్కు తాకిన సందర్భాల్లో, గ్లవ్స్ ధరించడానికి ముందు ఆ తర్వాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిందే.

# దోమలను ఇలా తరిమేయండి..



ప్రస్తుతం వరుసగా కురుస్తున్న వర్షాలకు దోమల బెడద ఎక్కువవుతోంది. తరచూ దోమలు కుడితే అనేక ఆరోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుంది. దీంతో చాలా మంది దోమల నివారణ కోసం రకరకాల మస్కిటో రిపెల్లెంట్లు, కాయిల్స్ వంటివి వాడుతుంటారు. ఇలాంటి కెమికల్ ఆధారిత నివారణలతో లేనిపోని అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టే. కొన్ని సింపుల్ టిప్స్ ఫాలో అయితే ఈ దోమల బెడద నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. ఇలాంటి సహజ సిద్ధ చిట్కాలు పాటించటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవని నిపుణులు చెబుతున్నారు.

దోమల నివారణ కోసం ఉపయోగించే మస్కిటో రిపెల్లెంట్‌లను శరీరానికి డైరెక్ట్‌గా అప్లై చేసుకోకూడదు. కొనే ముందు బాగా రీసెర్చ్ చేయాలి. ఉదయం- సాయంత్రం వేళ లాంగ్ స్లీవ్స్, షర్టులు, ప్యాంటులు, సాక్స్‌లు వేసుకోవటం ఉత్తమం. అలాగే, మస్కిటో నెట్‌లు కొనుక్కుని బెడ్ రూమ్‌లో పెట్టుకోవాలి. సిట్రోనెల్ల, లావెండర్, మారిగోల్డ్ వంటి మస్కిటో రెపెల్లెంట్ మొక్కలను ఇంట్లో ఏర్పాటు చేసుకోవటం వల్ల కూడా ఫలితం వుంటుంది. దాంతో పాటుగా ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి మడుగు, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. దోమల బెడద ఎక్కువగా ఉన్న చోట ఫ్యాన్లు పెట్టుకోవాలి. దోమలు కొన్ని రకాల సువాసనలకు దూరంగా వెళ్లిపోతుంటాయి. అలాంటి వాటిల్లో తులసి, వెల్లుల్లి, వేప నూనె, లవంగాలు, నిమ్మకాయ, ఉల్లిపాయ, ఆపిల్ సిడార్ వెనిగర్, యూకలిప్టస్ ఆయిల్, లావెండర్, పుదీనా వంటి సువాసనలకు దూరంగా పారిపోతాయి. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే మూలల్లో తరిగిన ఉల్లిపాయలను ఉంచటం వల్ల ఆ ఘాటైన వాసనకు దోమలు, ఈగలు ఆ దరిదాపుల్లో కనిపించవు.

# చదువులతో పాటు క్రీడలు అవసరం : ఎమ్మెల్యే సంజయ్



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

గ్రామీణ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం...ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. హాకీక్రీడాకారుడు,భారతరత్న మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియం లో శనివారం జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఇటీవల పదవి విరమణ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వ ప్రసాద్ ను సత్కరించారు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ హాకీ దిగ్గజం, భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ గారు క్రీడా రంగానికి అందించిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకం. చదువులతో పాటు క్రీడలు అవసరం.. క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాదు. అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్పిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోంది. జగిత్యాల మినీ స్టేడియం లో బాస్కెట్ బాల్ కోర్టు పూర్తి కి 10 లక్షలు మంజూరు చేస్తాం.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు..క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగం.

ఇండోర్ స్టేడియం ను విద్యార్థులు యువత ఉపయోగించుకోవాలి.. జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలి. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్, రవి బాబు,కౌన్సిలర్ అరవ లక్ష్మీరాజు,టి ఎం జి ఓ అధ్యక్షులు నాగేందర్,జిల్లా రెవెన్యూ అధ్యక్షులు వకీల్,యూత్ నాయకులు జంగిలిశశి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

# మదర్ థెరిస్సా పొదుపు సమితిపై ఆరోపణలు సరికాదు



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మదర్ థెరిస్సా పొదుపు సమితిపై నామని హరికృష్ణ చేసిన నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని సమితి లోడీ సంస్థ మంథని డివిజన్, కోఆర్డినేటర్, మేకల మల్లేశం, తెలిపారు. శనివారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలనే ఉద్దేశంతో 2001 నవంబర్ 1న సమితిని ప్రారంభించామని, అప్పటి నుంచి సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. సమితిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ పత్రికల ద్వారా ప్రచారం చేయడం తమను తీవ్రంగా ఆవేదనకు గురిచేస్తోందన్నారు. సమితికి సంబంధించిన లెక్కలు, వాస్తవాలను మీడియా ముందు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

సమితి అధ్యక్షురాలు మాదేశి పద్మ మాట్లాడుతూ.. 2001లో ప్రారంభమైన సమితి 26 సంవత్సరాలుగా కొనసాగుతోందని తెలిపారు. సంస్థకు సంబంధించిన అన్ని లెక్కలు, వివరాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని మీడియా ముందు ప్రవేశపెట్టామని చెప్పారు. నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదన్నారు.

సమితి కోశాధికారి నామని సుగుణ మాట్లాడుతూ సమితి అభివృద్ధి చెందుతుండటాన్ని ఓర్వలేకనే నామని హరికృష్ణ తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రూపాయి నుంచి ప్రారంభమైన సమితి నేడు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా ఆశయాలను, మహిళల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.

సమితిపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సమితి సభ్యులు కోరారు. సంస్థ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే ఈ విలేకరుల సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సమితి డైరెక్టర్లు ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి, పుల్లె రాజేశ్వరి, తాత యాదమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎర్ర రాజేశ్వరి, మైదం శారద, తదితరులు పాల్గొన్నారు.

# మంథని నడివీధిలో అడవి పిల్లి 6 గంటలు

# ముమ్మరమైన గాలింపు పట్టుకున్న ఫారెస్ట్ సిబ్బంది..





**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని నడివీధిలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో సంచరిస్తూ తిరుగుతూ. నల్లగా పొడుగు రెండు ఆకారంలో కనిపిస్తున్న అడవి పిల్లిని చూసి ఆ ప్రాంతం ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే మంథని ఫారెస్ట్ వారికి ఫోన్ చేసిన వెంటనే వారు అక్కడికి చేరుకొని ఫారెస్ట్ ఆఫీసర్ దేవేందర్ గౌడ్ పర్యవేక్షణలో ఫారెస్ట్ బృందం. 6 గంటలు ముమ్మరమైన గాలింపు చర్యలు చేపట్టిన తర్వాత చివరిగా వలవేసి దొరక పట్టిన ఫారెస్ట్ సిబ్బంది. వారికి సహకరించిన స్థానిక యువకులు ఈ క్రమంలో. ఫారెస్ట్ వాచర్ దాన్ని వలలో బంధిస్తుండగా. అతని చిటికెన వేలును కొరికింది. అతని వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లి సంబంధించిన సూదులు వేయించారు. అనంతరం దాన్ని గాడిదల గండి గుట్ట వద్ద ఫారెస్ట్ అడివిలో విడిచిపెట్టారు ఈ సందర్భంగా ఫారెస్ట్ ఆఫీసర్ దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ అడవిలో తిరిగే అడవి పిల్లిగా చెబుతూ. దీనితో ఎలాంటి ఆణి లేదు కానీ ఇలాంటి అడవి జంతువులు. ఊళ్లోకి వచ్చినప్పుడు మాకు సమాచారం ఇస్తే మేము వాటిని స్వాధీనం చేసుకొని అడవిలో వదిలిపెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బందితో పాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ప్రత్యేక వైద్య శిబిరం..



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ 12వ వార్డు పరిధిలో డెంగ్యూ కేసు గుర్తించడంతో నివారణకు గాను శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పలువురు నుంచి రక్త నమూనాలు సేకరించారు.. డాక్టర్ నిస్సీ క్రిస్టినా ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ సింధుజ డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తి నివాసంతో పాటు పరిసర గృహాలలో పైరేత్రం స్ప్రే చేయించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రమేష్ , వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ , హెల్త్ అసిస్టెంట్ రాజేశ్వర రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ టి.రమేష్ , మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, ఏఎన్ఎంరమాదేవి,ఆశావర్కర్లు సుజాత, శ్రీమతి, స్వరూప, కోమల, సుగుణ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# నేడు హాసన్ టాక్లికు మంద కృష్ణ మాదిగ రాక..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం హసన్ టాక్లి గ్రామానికి ఆదివారం రోజున పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ నక్కేవార్ దత్తు ఒక ప్రకటనలో తెలిపారు గ్రామంలో ఏర్పాటు చేయనున్న లోక్ షాహిర్ అన్నాబౌ సాటి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్లు సర్పంచ్ దత్తు వెల్లడించారు ఈ చారిత్రక చైతన్యవంతమైన శుభ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అభిమానులు మాదిగ జాతి ముద్దుబిడ్డలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ప్రత్యేక పిలుపునిచ్చారు ఈ విగ్రహ ఆవిష్కరణకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు..

ఎస్సీ వర్గీకరణ సాధన తర్వాత జుక్కల్ నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వస్తున్నందున మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన వారితోపాటు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన సామాజిక ఉద్యమాలైన ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, రేషన్ బియ్యం, లబ్ధిదారులంతా టాక్లి గ్రామానికి విచ్చేసి మందకృష్ణ మాదిగకు మద్దతు పలకాలని అన్న బాబు సాటే విగ్రహావిష్కరణ సభకు ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు

# పట్టణ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా పందిరి శ్రీనివాస్



**ప్రత్యక్ష సాక్షి కోరుట్ల**

కోరుట్ల పట్టణ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా పందిరి శ్రీనివాస్ ఎన్నిక య్యారు. కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పందిరి శ్రీనివాస్ ను శనివారం అభినందిస్తూ సన్మానించగా చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ గంగ పుత్ర సంఘం అభివృద్ధి కి సహకరించాలని కోరుతూ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పందిరి శ్రీనివాస్ వారిని శాలువతో సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ దగ్గరకు వస్తే తప్పకుండా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బొద్దూరి సతీష్, త్రిశక్తి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు కటుకం గణేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ భాషను అందరూ ఆదరించాలి

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య




**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

కమ్మనైన తేటతెనుగు అమ్మ భాషను అందరూ ఆదరించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. శనివారం ఆయన పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల పిల్లలకు పద్యాల పోటీలు, తెలుగు భాషలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలకు తెలుగు భాషా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభాషల్లోకెల్లా తెలుగు భాష అత్యంత గొప్పదని, కఠిన హృదయాలను సైతం కరిగించే శక్తి తెలుగు భాషకు ఉందన్నారు. మానవతా సమాజంలో అనేక రుగ్మతలు, మూఢనమ్మకాలను తొలగించి వైజ్ఞానిక సమాజాన్ని ముందుకు నడిపించడంలో తెలుగు భాష ఎంతో దోహదం చేస్తుందన్నారు. అన్య భాషల్లో కంటే మాతృభాషలో బోధన చేయడం ద్వారా పిల్లలకు విషయం పరిపూర్ణంగా అర్థమవుతుందని, తద్వారా పిల్లలు ఉన్నత స్థాయికి చేరే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఆంగ్ల భాష మోజులో పడిన చాలామంది తెలుగు భాషను పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషాభివృద్ధి దాని విస్తృతికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన మెట్‌పల్లి లయన్స్ క్లబ్..




**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహొపట్టణంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుమల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ కేంద్రం వద్ద నేషనల్ స్పోర్ట్స్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ డి సురేష్ మరియు స్పోర్ట్స్‌హొహొట్రైనర్ ఆల్ రౌండర్ గంగాధర్ మరియుహొహొపదిమంది స్పోర్ట్స్ యువకులను విద్యార్థులను లయన్స్ క్లబ్ అధ్యక్షులు శాలువతో సన్మానించి అభినందించారు అనంతరం క్రీడా నైపుల ధ్యాన్ చంద్‌హొహొజన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూహొహొప్రతి విద్యార్థులు క్రీడారంగంలో మెలకువలు సాధించాలని చదువుతోపాటు క్రీడ రంగంలో ఉన్నత స్థానంలో ఉండాలనిఅన్నారు ఈకార్యక్రమంలోఅధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావుహొహొజనరల్ సెక్రటరీ బొమ్మెల శివ క్యాషియర్‌హొహొజోగ జగదీశ్వర్ ఇల్లెందుల శ్రీనివాస్ బాసనరసింగరావు మర్రి భాస్కర్‌హొహొక్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# మంథనిలో చెట్లకు రాఖీ కట్టిన ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తి



**సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని గత కొన్ని సంవత్సరాల నుంచి చెట్లు నాటుతూ వృక్షో రక్షిత రక్షిత అంటూ సందేశం ఇచ్చిన ప్రకృతి పర్యావరణ ప్రేమికుడు రిటైర్డ్ ఉద్యోగస్తుడు గట్టు కృష్ణమూర్తి చెట్లు కూడా మన తోబుట్టు లాంటివేనని వాటిని కూడా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని రాఖీ పండుగ పురస్కరించుకొని వినూత్నంగా తమ స్వయంగా రోడ్డు పక్కన నాటిన చెట్లకు రాఖీ కట్టి వృక్ష బంధన్ ఘనంగా జరుపుకున్నాడు. ప్రతి ఏటా తను నాటిన మొక్కలకు రక్షాబంధన్ కడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగిస్తూ నా చివరి శ్వాస వరకు కూడా చెట్లు పెడుతూ వాటిని కాపాడతానని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమండలపై జీవిస్తున్న సర్వ జీవరాసులకు ప్రాణం వాయువును నీడను కల్పిస్తున్న చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని ప్రతి ఒక్కరు కూడా ఒక చెట్టు నాటి తమ కుటుంబ సభ్యుల కాపాడాలని పిలుపునిచ్చారు. గట్టు కృష్ణమూర్తి 60 పదులు దాటిన కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు ఈ సందర్భంగా ఆయనను. పలువురు అభినందించారు.

# నేడు 1973..74 విద్యార్థుల ఆత్మీయ కలయిక..

## హాజరుకానున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

## మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1973-74 బ్యాచ్ విద్యార్థులు, తమ విద్యా ప్రయాణం మొదలై 52 ఏళ్లు 2026 వరకు పూర్తయిన సందర్భంగా ఆదివారం ఒక ఆత్మీయ కలయిక (రీయూనియన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానిర్వాకులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ శనివారం తెలిపారు, ప్రస్తుతం 68 ఏళ్ల వయసులో ఉన్న ఈ ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులందరూ ఈ వేడుకను జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమం ( నేల ప్రతివిషయాన్నీ గుర్తుంచుకుంటుంది) కూడాఏర్పాటు చేయబడింది.అంతేకాకుండా, మా కెరీర్‌ను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను మేము ఈ సందర్భంగా పెద్దపల్లి రోడ్డులోని 'శ్రీ సాయిరాం ఫంక్షన్ హాల్'లో సన్మానించుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమానికి 1973-74 బ్యాచ్ విద్యార్థులందరూ తప్పక హాజరుకావాలని కోరుతున్నాము. ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరవుతున్నారని తెలిపారు, అయిల రమేష్ వెంట పలువురు క్లాస్ మెంట్స్ ఉన్నారు...

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com